పోలీస్ అకాడమీలో 'రిటైర్డ్' రాజసం

గెస్ట్ ఫ్యాకల్టీలుగా తిష్ట.. అన్నీ తామై పెత్తనం.. ప్రత్యేక వసతులు, ఇన్నోవా కార్లు,హోంగార్డులు



- స్పెషల్ శాలరీలు, ఇంక్రిమెంట్లు, స్పెషల్ రూంలు
- 14 ఏండ్లుగా సర్వీస్ పొడిగింపు.. తాజాగా మళ్లీ!
- ఆరోపణలున్నా ఓ అధికారికి సర్వీస్ ఎక్స్‌టెన్షన్

డీజీ స్థాయి అధికారి, ఖమ్మం మంత్రి అండదండ?

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): తెలంగాణ పోలీస్ అకాడమీ రిటైర్డ్ అధికారులకు అడ్డాగా మారిందా? గెస్ట్‌ఫ్యాకల్టీల పేరుతో అక్కడే తిష్టవేసి అధికారం చెలాయిస్తున్నారా? స్పెషల్ శాలరీలు, ఇంక్రిమెంట్లు, ఇన్నోవా వాహనాలు, ప్రత్యేక రూములు, వసతి, ఇతర సేవలకు ఐదారుగురు హోంగార్డులతో హవా కొనగిస్తున్నారా? ఈ రిటైర్డ్ బ్యాచ్‌కు డీజీపీ స్థాయి అధికారితో పాటు ఓ మంత్రి అండదండలు దండిగా ఉన్నాయా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. తమ కండ్లముందే ఇంత జరుగుతున్నా, డైనమిక్ ఆఫీసర్‌గా పేరున్న పోలీస్ అకాడమీ డైరెక్టర్, ఏడీజీ అభిలాష బిస్ట్ కూడా ఏమీ చేయలేక మిన్నకుండిపోతున్నారని తెలిసింది. ఓ అధికారి 14 ఏండ్ల పాటు తన సర్వీస్‌ను పొడిగించుకుంటూ అకాడమీ డైరెక్టర్ల అడుగులకు మడుగులు ఒత్తుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇన్నేండ్లు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ హోదాలో ఆయన చేసిన ఆగడాలు అన్నీఇన్నీ కావని పోలీస్ అకాడమీ కోడై కూస్తున్నది. ఆ రిటైర్డ్ అధికారి కింద పనిచేసే మరో ఉద్యోగి నెలకు 2-3 వేల లీటర్ల డీజిల్ మిగిలించి ఏకంగా ప్లాట్లు కొంటున్నారని విశ్వసనీయ సమాచారం.

గెస్టు ఫ్యాకల్టీగా మళ్లీ అకాడమీలోకి

పోలీస్ అకాడమీ ఇటీవల సదరు అధికారి సేవలకు స్వస్తి పలకటంతో ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మంత్రి, డీజీపీ ర్యాంకు కలిగిన ఓ అధికారి అండదండలతో మళ్లీ గెస్ట్ ఫ్యాకల్టీగా అకాడమీలోనే తిష్టవేసినట్టు సమాచారం. పోలీసు అకాడమీలో అడిషనల్ ఎస్పీ హోదాలో రిటైర్డ్ అయినా, 51 ఏండ్లుగా ఉద్యోగం చేస్తూనే ఉన్నారు. బయట ఆఫీసర్ల సెక్యూరిటీకి, అధికారుల ఇండ్లలో పనికి హోంగార్డులను పంపటం, వాహనాలు అందుబాటులో ఉంచటం, పై అధికారులకు వారం వారం బిర్యానీలు అకాడమీ మెస్ నుంచి బయటికి పంపటం వంటి పనులు చేసి పైఅధికారులను బుట్టలో వేసుకోవటంలో ఆయన దిట్ట. కేవలం ఆయన కోసం నెలకు రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వేతనాలు, ప్రత్యేక వాహనం, ఆయన దగ్గర పనిచేసేందుకు ఐదారుగురు సిబ్బంది, డ్రైవర్లు, వారి వేతనం, ఇతర వసతులు కలిపి నెలకు సుమారు రూ.4-5 లక్షలు ఖర్చు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

మరో మహిళా అధికారి కూడా..

ఓ మహిళా అధికారిణిని సైతం పోలీసు అకాడమీలో గెస్ట్ ఫ్యాకల్టీగా కొనసాగిస్తున్నారని గుసగుస. ఆమె ఏకంగా గతంలో పనిచేసిన హోదాలోనే సంతకాలు గట్రా చేస్తున్నారని పలువురు చెప్తున్నారు. సదురు 'మేడమ్'కు కూడా ప్రత్యేకంగా ఓ వాహనం, ఆఫీసు, డ్రైవరు, హోంగార్డులు ఇతర వసతులు అకాడమీ నుంచే కల్పిస్తున్నట్టు తెలిసింది. ఈ రిటైర్డ్ అధికారులకు ఒక్కొక్కరికీ ఒక్కో విధంగా నెలకు రూ.లక్షలు ఖర్చు అవుతున్నా అకాడమీ అధికారులు అయిష్టంగానే భరిస్తున్నారని సమాచారం. పోలీస్‌శాఖలో ఇప్పటికీ డీఏలు, సరెండర్లు, జీపీఎఫ్‌లు, పీఆర్సీలకు దిక్కులేకపోవటం, రిటైర్డ్ అయినవారికి మాత్రం ప్రతి నెల లక్షల్లో ఖర్చు చేస్తుండటం, వారిని నిజాయితీపరులైన అధికారుల నెత్తిన కూర్చోబెడుతుండటంతో కొందరు అధికారులు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిసింది.

డీజిల్ అమ్మి.. ప్లాట్లు కొనుగోలు?

ఓ రిటైర్డ్ అధికారి పోలీస్ అకాడమీలో ఉన్న సమయంలో ఎన్నో అవకతవకలు జరిగినట్టు విశ్వసనీయ సమాచారం. మోటర్ ట్రాన్స్‌పోర్ట్ (ఎంటీ) సెక్షన్‌కు ఇంచార్జిగా ఉన్న సమయంలో ఆయన పరిధిలో వందమంది డ్రైవర్లు, కార్లు, బస్సులు, టూ వీలర్స్, ఇతర వాహనాలు 200 వరకు ఉండేవి. అయితే ఆ వాహనాలను నెల మొత్తం ఉపయోగించకపోవటం వల్ల ఆ కోటాలో మిగిలిన మిగిలిన డీజిల్‌ను వాడినట్టు నెల చివర్లో లెక్కల్లో చూపించారని ఆరోపణలు ఉన్నాయి. అలా మిగిలిన డీజిల్ సుమారు ఇలా 3 నుంచి 4 వేల లీటర్లు ఉంటుందని సమాచారం. ఆ డీజిల్‌ను పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (పీటీవో) బంక్‌లోని తెలిసిన సిబ్బందితో అమ్మించి డబ్బులు దండుకున్నారని విశ్వసనీయ సమాచారం. ఆయన హయాంలో డీజిల్ సొమ్ముతో ఓ అధికారి ఏకంగా ప్లాట్లు కూడా కొన్నట్టు తెలిసింది. డీజీపీ ఏదైనా కార్యక్రమాలకు వచ్చేటప్పుడు జరిగే ఫంక్షన్లు, ఆగస్టు 15, జనవరి 26, జూన్ 2 వంటి ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు నిర్వహించే ఫంక్షన్లకు సైతం రూ.15 వేలు అయ్యే ఖర్చును రూ.50 వేలుగా చూపించేవారని సమాచారం. అలాంటి వ్యక్తిని తీసుకొచ్చి మళ్లీ గెస్ట్ ఫ్యాకల్టీగా పోలీస్ అకాడమీలో కొనసాగించటం ఎన్నో అనుమానాలకు తావిస్తున్నది.

సబ్‌రిజిస్ట్రార్ ఆస్తులు 2.94 కోట్లు

- నెల క్రితం ఏసీబీకి చిక్కిన తస్లీమా..
- ఒకేసారి ఐదు చోట్ల అధికారుల తనిఖీ

హనుమకొండ కాకతీయ కాలనీలోని సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా నివాసంలో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు

సుబేదారి, ఏప్రిల్ 22: నెల క్రితం ఏసీబీ అధికారులకు పట్టుబడి సస్పెండ్ అయిన మహబూబాబాద్ జిల్లా సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా నివాసాల్లో సోమవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం రూ.2 కోట్ల 94 లక్షల ఆస్తులు ఉన్నట్టు నిర్ధారించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు కేసునమోదు కావడంతో వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో హనుమకొండలోని కాకతీయ కాలనీలోని తస్లీమా నివాసం, యాదవనగర్‌తోపాటు సూర్యాపేటలోని కుటుంబసభ్యులు, భూపాలపల్లిలోని డాక్యుమెంటరీ రైటర్స్ ఇండ్లల్లో సోదాలు చేపట్టారు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య మీడియాకు వివరాలు వెల్లడించారు. డాక్యుమెంట్లు, ప్రభుత్వ లెక్కల ప్రకారం ఐదు ఇండ్ల విలువ రూ.27 లక్షలు, 6 ఓపెన్ ప్లాట్ల విలువ రూ.12 లక్షలు, 3 ఎకరాల వ్యవసాయ భూమి విలువ రూ.20 లక్షల 40 వేలు, వాహనాల విలువ రూ.23 లక్షల 66 వేలు, బ్యాంకు బ్యాలెన్స్ రూ.98,787తోపాటు నగదు రూ.1,92,900 ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. తస్లీమా మొత్తం ఆస్తుల విలువ రూ.2 కోట్ల 94 లక్షల 547 ఉన్నట్టు ఏసీబీ అధికారులు నిర్ధారించారని, ఇంకా విచారణ కొనసాగుతున్నదని వివరించారు.

చేనేత చీరలు కొనేదెవరు?

- నాలుగు నెలలుగా ముఖం చాటేసిన టెస్కో
- కుప్పలు తెప్పలుగా పేరుకుపోయిన నిల్వలు
- కోట్లలో నిలిచిపోయిన వస్త్ర బిల్లులు

కనీసం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వం, టెస్కో నిర్వాకంతో చేనేత రంగం ఆగమవుతున్నది. వస్త్ర పరిశ్రమ ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నది. చేనేత పట్టు చీరల నిల్వలు ఇబ్బడిముబ్బడిగా పేరుకుపోతున్నాయి. ఎప్పటికప్పుడు కొనాల్సిన టెస్కో కనీసం పట్టించుకోకపోవడంతో గిరాకీ లేక కార్మికులకు పని దొరకడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేనేత సహకార సంఘాలు, పవర్‌లూమ్‌లు కలిపి మొత్తం 84 సంఘాలు ఉండగా, ఒక్క యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 43 ఉన్నాయి. వీటిలో 25,800 మంది చేనేత కార్మికులు సంఘ సభ్యులుగా ఉన్నారు. పోచంపల్లి, గట్టుప్పల, పుట్టపాక, నారాయణపురం, భువనగిరి, కొయ్యలగూడెం, చండూరు, మునుగోడు తదితర ప్రాంతాల నుంచి చీరలు ఉత్పత్తి చేస్తారు. చేనేత వస్త్రాలు మగ్గాలపై నేయించాలని సహకార సంఘాలకు తెలంగాణ రాష్ట్ర సహకార సంస్థ (టెస్కో) ముందుగానే ఆర్డర్ ఇస్తుంది. ఆర్డర్ ఇచ్చాక చేనేత పట్టు చీరలను నేయిస్తారు. మూడు నెలలకోసారి నాలుగు విడుతల్లో వస్త్రాలను టెస్కో కొనుగోలు చేస్తుంది. కానీ నాలుగు నెలలుగా టెస్కో పట్టించుకోవడం లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవంబర్‌లో చీరలను కొనుగోలు చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు మళ్లీ ఇటువైపు చూడలేదు. దీంతో ఉత్పత్తి చేసిన చీరలన్నీ షావుకార్లు, సంఘాల్లో కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో రూ.8 కోట్ల విలువైన చీరలు నిలిచిపోయాయి. ఒక్క పోచంపల్లి పట్టణంలోని సొసైటీలో రూ.రెండు కోట్లు, చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం సహకారం సంఘంలో రూ.1.10 కోట్ల విలువైన వస్త్రాలు పేరుకుపోయాయి. అదే విధంగా ఇప్పటికే కొనుగోలు చేసిన వస్త్రాల బిల్లులు సైతం పెండింగ్‌లో పెట్టారు. నాలుగు నెలలుగా ఒక్కపైసా విడుదల చేయలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రూ.2 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో మూలుగుతున్నాయి. నల్లగొండ జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది.

దొరకని ఉపాధి..

పట్టుచీరలు అంతంత మాత్రంగానే అమ్ముడుపోతుండటం, టెస్కో కొనకపోవడంతో నేతన్నలకు ఇబ్బందులు తప్పడంలేదు. చేనేత కార్మికులు మాస్టర్ వీవర్స్ వద్ద కూలికి మగ్గాలు నేస్తుంటారు. కానీ వస్త్ర నిల్వలు పేరుకుపోవడంతో ఉత్పత్తికి ముందుకు రావడంలేదు. దీంతో షావుకార్లు నేతన్నలకు పెద్దగా పని ఇవ్వడంలేదు. కొందరు పని కల్పిస్తున్నా కూలి ఆలస్యంగా ఇస్తున్నారు. మరోవైపు గిరాకీ లేకపోవడంతో కొందరు తక్కువ ధరలకే చీరలను అమ్ముకుంటున్నారు. నేతన్నలు కష్టాల పాలవుతున్నా సర్కారు పట్టించుకోవడం లేదని, వెంటనే కొనుగోలు చేపట్టాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పనిలేక వీధిన పడే పరిస్థితి

కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ లేక ఉపాధి దొరుకత లేదు. చేనేత సహకార సంఘంలో కోట్ల విలువైన చేనేత వస్త్ర నిల్వలు పేరుకుపోయాయి. వస్త్రాల కొనుగోలు జరగక.. కార్మికులు పని లేక వీధిన పడే పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం నుంచి సంఘాలకు బకాయిలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. పనిలేక వలస వెళ్లే దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం చేనేత రంగాన్ని ఆదుకొని కార్మికులకు పని కల్పించాలి.

- రుద్ర వెంకటేశం, చేనేత కార్మికుడు, భూదాన్ పోచంపల్లి

నిల్వ వస్త్రాలన్నీ కొనాలి

చేనేత సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం శాశ్వత చర్యలు చేపట్టాలి. కార్మికులకు పనిలేకపోవడంతో అప్పుల భారంతో కూరుకుపోతున్నారు. నేసిన వస్త్రానికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. నిల్వ ఉన్న వస్త్రాలన్నీ ప్రభుత్వం కొనాలి. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి. సహకార సంఘాలను బలోపేతం చేయాలి. కార్మికులకు పని కల్పించి ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- తడక రమేశ్, మాజీ అధ్యక్షుడు, టై అండ్ డై అసోసియేషన్

ఇప్పుడు కాదు.. వచ్చే సీజన్ నుంచి

మొదటిపేజీ తరువాయి...

వ్యవసాయశాఖ మంత్రిగా పదవి ఇప్పించే బాధ్యత తనదేనని చెప్పారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను మిత్రమా అంటూ పలుమార్లు సంబోధించడం సభికులను ఆశ్చర్యానికి గురి చేసింది. నాలుగు రోజుల క్రితమే సీఎం రేవంత్ రెడ్డి తనకు మిత్రుడంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ప్రతి బహిరంగ సభలో దేవుళ్లపై ఒట్టేస్తూ వస్తున్న ముఖ్యమంత్రి ఈసారి బాసర సరస్వతి అమ్మవారిపై ఒట్టేయడం గమనార్హం. పసుపుబోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో చెప్పకుండా బీజేపీ మోసం చేస్తున్నదని సీఎం మండిపడ్డారు. వారిచ్చిన జీవోలో నిజామాబాద్ పేరే లేదని అన్నారు. పసుపు బోర్డును ఎక్కడ, ఎప్పటిలోగా స్థాపిస్తారో కూడా చెప్పకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు.

గ్యారెంటీలు అమలు చేస్తున్నాం

కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటివరకు ఐదింటిని అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. త్వరలో రైతులకు రూ.2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని అన్నారు. రైతులు ఎంత వరి పండించినా రూ.500 బోనస్ చెల్లించి ఆ వడ్లు మొత్తం కొనుగోలు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం పంటల సాగు కాలం అయిన పోయినందున వచ్చే సీజన్ నుంచి ప్రభుత్వం వరికి బోనస్ చెల్లిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రాణహిత చేవెళ్లలో భాగంగా తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఆ ప్రాజెక్టుకు అంబేద్కర్ పేరు పెడుతామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశం కల్పించనున్నట్టు పేర్కొన్నారు. వంద రోజుల్లో తాము ఎన్నో పథకాలు అమలు చేశామని, రాష్ట్రంలో 2 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని చెప్పారు. దీంతో ఆర్టీసీని అప్పుల ఊబి నుంచి కాపాడి 50 వేల మంది ఆర్టీసీ కార్మికులను ఆదుకున్నామని తెలిపారు.

కాంగ్రెస్ ప్రమాదంలో పడితే పేదలకు నష్టం

ఇందిరమ్మ రాజ్యం ఇబ్బందుల్లో పడితే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఉంటుందా మహిళలు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి ప్రమాదం వస్తే రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేసేవారు ఎవరని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లో ఆత్రం సుగుణ గెలువకపోతే పథకాలు ఆగిపోయే ప్రమాదం ఉన్నదని ప్రజలు ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పథకాలు ఆగిపోతే పేదలకు నష్టం జరుగుతుందని అన్నారు.

అభద్రతా భావంలో మోదీ

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చని ప్రధాని నరేంద్రమోదీకి ప్రజలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బీజేపీని ఓడించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. పదేళ్లు దేశాన్ని పరిపాలించిన నరేంద్రమోదీ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పారని, ఇండ్లు కట్టిస్తామని, నిరుద్యోగులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. తెలంగాణకు బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకపోగా, ట్రిపుల్ ఐటీని రద్దు చేశారని, ఐటీఐఆర్ కారిడార్, ఐఐఎం కళాశాలలను మంజూరు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ వస్తే హిందువుల ఆస్తులు గుంజుకొని ముస్లింలకు పంచి పెడుతుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించడాన్ని రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. మోదీ వ్యాఖ్యలతో దేశంలో అశాంతి చెలరేగుతుందని, అందుకే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

సీఎం మాట్లాడుతుండగా వెనుదిరిగిన జనం

ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం సభలో హస్తం పార్టీ నాయకులు చేదు అనుభవాన్ని చూడాల్సి వచ్చింది. సీఎం రేవంత్ ఉదయం 11 గంటలకు రావాల్సి ఉండగా మధ్యాహ్నం 1.10 గంటలకు వచ్చారు. జిల్లాలో ఎండల తీవ్రతతో సభకు వచ్చిన జనం ఎండ వేడి, ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. స్థానిక నాయకుల ప్రసంగం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1.35 గంటలకు ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతుండగానే సభ మధ్య నుంచి మహిళలు వెళ్లిపోయారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500 సిలిండర్, ఉచిత కరెంటు లాంటి పథకాల గురించి సీఎం మాట్లాడుతుండగా జనం నుంచి అంతగా స్పందన లభించలేదు.

మూడోవంతు అడవులకు నిప్పు ముప్పు

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తేతెలంగాణ): రాష్ట్రంలోని అడవులకు అగ్ని ప్రమాదాల ముప్పు పొంచి ఉన్నది. మూడోవంతు అటవీ ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని, అటవీ సమీప గ్రామాల్లోనే ఇవి చోటుచేసుకుంటున్నట్టు తెలుస్తున్నది. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 1,500కు పైగా అగ్ని ప్రమాదాలు జరిగినట్టు రికార్డుల్లో నమోదయ్యాయి.ఈ ప్రమాదాలతో నల్లమల, ములుగు తదితర ప్రాంతాల్లో 6 వేల హెక్టార్లలో అటవీ భూమికి నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలో 21,739 కిలోమీటర్ల పరిధిలో ఫైర్‌లైన్స్ వేయడంతో పాటు, అడవులకు ఆనుకొని ఉన్న 11 వేల కిలోమీటర్లలో 'పెరిఫెరల్ ట్రెంచెస్' తవ్వి మంటల అదుపునకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ ఫారెస్టు బీట్‌లో ఫైర్‌బ్లోయర్లు, ర్యాక్స్, పారలు, ఫైర్ బీటర్స్, సిబ్బందికి అగ్నినిరోధక దుస్తులు, బూట్లు, హెల్మెట్ల తదితర సామాగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

విస్తరణకు మోక్షమెప్పుడు?

- పదేండ్లైనా కదలిక లేని ఎన్‌హెచ్-65, హైదరాబాద్-కల్వకుర్తి హైవేల ఎక్స్‌టెన్షన్
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): తెలంగాణ, ఏపీని కలిపే రెండు ప్రధాన రహదారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయి. హైదరాబాద్-విజయవాడ రహదారి (ఎన్‌హెచ్ 65)ను 6 లేన్లు, హైదరాబాద్-కల్వకుర్తి మార్గాన్ని 4 లేన్లకు విస్తరించాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను కేంద్రం పక్కన పెట్టింది. దీంతో ఈ రెండు మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఎన్‌హెచ్ 65పై ప్రస్తుతం రోజూ 50 వేలకుపైగా వాహనాలు తిరుగుతున్నట్లు టోల్ ప్లాజా రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. కానీ, రాష్ట్ర విభజన వల్ల ఈ రోడ్డుపై ట్రాఫిక్ తగ్గిందని, దీంతో టోల్ ద్వారా తమకు వచ్చే ఆదాయం పడిపోయిందని కాంట్రాక్టు సంస్థ జీఎంఆర్ చెప్తున్నది. దీంతో ఈ రహదారిని 6 లేన్లకు విస్తరించడం సాధ్యంకాదని చేతులెత్తేసింది. ఈ వ్యవహారం కోర్టుకు చేరడంతో రహదారిని ఆరు లేన్లుగా అభివృద్ధి చేయాలన్న ఒప్పందం అటకెక్కింది. దీంతో తెలంగాణ, ఏపీ రాజధానులను కలిపే ఈ మార్గంలో రోజూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పండుగల సమయాల్లో టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడి కిలోమీటర్ల పొడవున వాహనాలు నిలిచిపోతున్నాయి.

హైదరాబాద్-కల్వకుర్తి మధ్య ప్రస్తుతమున్న ఎన్‌హెచ్-765ని నాలుగు లేన్లకు విస్తరించేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అయితే, దీనికి అనుబంధంగా కల్వకుర్తి నుంచి కొల్లాపూర్, కరివెన మీదుగా ఏపీలోని నంద్యాల వరకు ఎన్‌హెచ్-167కే పేరుతో కొత్తగా హైవే నిర్మిస్తున్నది. దీంతో హైదరాబాద్ నుంచి తిరుపతి, చెన్నై మధ్య ప్రయాణ దూరం దాదాపు 80 కి.మీ. తగ్గుతుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్ ట్రాఫిక్ అవసరాల రీత్యా హైదరాబాద్ (ఓఆర్ఆర్) నుంచి కల్వకుర్తి (ఎన్‌హెచ్ 765) వరకు ఉన్న 2 లేన్ల రోడ్డును 4 లేన్లకు విస్తరించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిందే

రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేయిస్తే తెలుగు రాష్ట్రాల వాహనదారులకు ఎంతో ఉపశమనం లభిస్తుంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా కేంద్రంలోని మోదీ సర్కారు తెలంగాణ పట్ల కక్షతో ఈ ప్రాజెక్టులను ముందుకు సాగకుండా చేసింది. దీంతో గత పదేండ్ల నుంచి ఈ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా ఇంతవరకు ఈ రెండు ప్రధాన రహదారులపై దృష్టి కేంద్రీకరించకపోవడం విమర్శలకు తావిస్తున్నది.

RE-RELEASE BLOCKBUSTER నేడే చూడండి



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
దేవి 70-ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.30AM టికెట్ ధర: 150/-
భ్రమరాంబ- కూకట్‌పల్లి 11.30,2.45 PM
ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్ 11.00, 2.30 (2 ఆటలు)
సాయిరామ్ - మల్కాజ్‌గిరి 8.00AM
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.30,6.30 (టికెట్ ధర:150/-,110/-,80/-)
లక్ష్మీకళ-మూసాపేట్ 11.20,2.35,6.20
AMB గచ్చిబౌలి 10.20, 4.55, 10.30PM (టికెట్ ధర: 300/-,250/-)
ఏషియన్ సినీమార్ట్-ఆర్.సి.పురం 10.45,1.45,4.45,7.45,10.45
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 11.15,6.00
టికెట్ ధర: 250/-,200/-
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.30PM
PVR సెంట్రల్- పంజాగుట్ట 10.45PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.30PM
PVR నెక్స్ట్ - కూకట్‌పల్లి 1.45PM
PVR గరీలేరియా - పంజాగుట్ట 2.00PM
PVR ఎర్రమంజిల్ 7.30PM
PVR మూసారంబాగ్ 1.30PM
PVR ప్రెస్టిజ్ - గచ్చిబౌలి 1.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 7.45PM
PVR ATRIUM -గచ్చిబౌలి 4.15PM
టికెట్ ధర: 300/-,200/-
INOX బంజారా హిల్స్ - బంజారాహిల్స్ 1.30PM
INOX జి.ఎస్.ఎమ్ - మధీనాగూడ 1.30PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.30PM
INOX సత్యనెక్లిస్ - కవాడిగూడ 4.30PM
INOX అశోక - వైజంక్షన్ 4.30PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 4.25PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.45PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.25PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.25PM
మిరజ్ - బిల్‌సుఖ్‌నగర్ 10.30PM
మిరజ్ - ఐడిపిఎల్ 10.30PM
మిరజ్ - చందానగర్ 7.14PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 7.30PM
టికెట్ ధర: 112/-,150/-
AMR ఎఎంఆర్ - మౌలాలి 1.30PM
టికెట్ ధర: 300/-,200/-
అమీర్‌పేట్ 10.30,1.40,7.25,10.30
MOVIETIME అమీర్‌పేట్ 11.00, 1.15, 7.00 PM
MOVIETIME గచ్చిబౌలి 10.30,2.30,7.30 PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 6.30PM
టికెట్ ధర: 200/-,150/-
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.45,1.45,4.45,10.45 PM
టికెట్ ధర: 200/-,250/-
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 4.45PM
రాధిక - కాప్రా 10.40,1.40,7.40
టికెట్ ధర: 200/-
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.45,7.30 PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ఎంక్యూబ్-అత్తాపూర్ 10.30,1.30,7.35 (టికెట్ ధర: 200/-,150/-)
సినీప్లానెట్-కొంపల్లి (టికెట్ ధర: 200/-,150/-) 10.30, 4.25, 7.35 PM
షా - చింతల్ 11.30,6.30 PM
జెపి - చందానగర్ 10.30,4.30,7.30,10.30
GLOBAL CINEMAS LLP

SUMMER FAMILY ENTERTAINER... 3వ వారం

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని డిలక్స్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,2.30
ఏ